క్లుప్తంగా

24న మండల సర్వసభ్య సమావేశం

కొమరోలు: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఈ నెల 24వ తేదీన మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ డి.నరసయ్య తెలిపారు. ఎంపీపీ కామూరి అమూల్య అధ్యక్షతన మధ్యాహ్నం 2 గంటలకు సమావేశం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, మండలస్థాయి అధికారులు సమావేశానికి హాజరు కావాలని కోరారు.

మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జిగా దేవేందర్‌రెడ్డి

మార్కాపురం: మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జిగా బి.దేవేందర్‌రెడ్డిని నియమిస్తూ న్యాయ శాఖాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. గిద్దలూరు న్యాయస్థానంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జిగా విధులు నిర్వర్తిస్తున్న ఆయన పదోన్నతిపై మార్కాపురం కోర్టులో నియమితులయ్యారు.

వైభవంగా శివలింగ ప్రతిష్ట మహోత్సవాలు

కంభం: మండలంలోని మదారుపల్లిలో ఈ నెల 23వ తేదీన రామలింగేశ్వరస్వామి దేవాలయం శివలింగ ప్రతిష్టాపన మహోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది. ప్రతిష్టాపన రోజు అభిషేకం, హోమం, అన్నదానం ఉంటుందని, భక్తులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాలను జయప్రదం చేయాలని కోరింది.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

గిద్దలూరు రూరల్: రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ శాఖలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక నగర పంచాయతీ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు కనీస వేతనాలు పెంచాలని, వారిని రెగ్యులర్ చేయాలని వంటి డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. మున్సిపల్ కార్మికుల సంఘ నాయకులు పాపయ్య, బాబు పాల్గొన్నారు.

మూడు రోజులు పాములపల్లె రైల్వేగేటు మూత

గిద్దలూరు రూరల్: పట్టణంలోని పాములపల్లె రైల్వే గేటును ఈ నెల 24వ తేదీ వరకు తాత్కాలికంగా మూతవేస్తున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. రైల్వే డబ్లింగ్ పనులు కొనసాగుతున్న నేపథ్యంలో ప్రస్తుతానికి పాములపల్లె రైల్వే గేటును మూతవేసి అంబవరం రైల్వే అండర్ బ్రిడ్జి నుంచి వెళ్లేందుకు ప్రజలు సహకరించాలని కోరారు.

ఎమ్మెల్యే మద్దిశెట్టి విరాళం

దర్శి: ముండ్లమూరు మండలం ఈదర అంకమ్మ దేవాలయానికి లక్ష రూపాయలు, కురిచేడు తెలుగు బాప్టిస్ట్ చర్చికి రూ.20 వేల విరాళం ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ అందజేశారు. సోమవారం తన వ్యక్తిగత కార్యాలయంలో గ్రామస్తులతో మాట్లాడి వారిక కోరిక మేరకు ఈ అర్థిక సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

హైవేపై ప్రమాదం.. ఇద్దరికి గాయాలు

త్రిపురాంతకం: నేషనల్ హైవేపై రెండు వాహనాలు ఢీకొట్టుకున్న ప్రమాదంలో ఇద్దరు గాయపడ్డారు. మండలంలోని సోమేపల్లి అడ్డ రోడ్డు సమీపంలో ముందు వెళ్తున్న ట్రాక్టర్‌ను అధిగమించే క్రమంలో టాటా మ్యాజిక్ వాహనం ఎదురుగా వస్తున్న బొలెరో వాహనం ఢీకొట్టుకున్నాయి. మ్యాజిక్‌లో ప్రయాణిస్తున్న బాపట్ల జిల్లా కుంకలమర్రుకు చెందిన అంకమరావు తీవ్రంగా మరో వ్యక్తి స్వల్పంగా గాయపడ్డారు. వీరిని మెరుగైన వైద్యం కోసం వినుకొండ తరలించారు.

తూనికలు కొలతల అధికారుల దాడులు

త్రిపురాంతకం: తూనికల కొలతలు శాఖ మార్కాపురం ఇన్‌స్పెక్టర్ రియాజ్ ఆధ్వర్యంలో రెండు రోజులుగా మండల కేంద్రం త్రిపురాంతకంలో పలు దుకాణాలపై దాడులు నిర్వహించారు. మూడు దుకాణాలను తనిఖీ చేసిన అధికారులు ఉన్నతాధికారులకు వివరాలు పంపుతున్నట్లు తెలిపారు. అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఆర్టీసీ ఆధ్వర్యంలో ప్రత్యేక బస్సులు

దర్శి: కార్తీక మాసం పురస్కరించుకుని పంచారామాలు సందర్శనార్థం ఏపీఎస్ ఆర్టీసీ ఆధ్వర్యంలో ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు పొదిలి డిపో మేనేజర్ సుందరరావు తెలిపారు. తూర్పు వీరాయపాలెం జిల్లా పరిషత్ పాఠశాలలో టూర్‌ప్లాన్ కరపత్రాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా సుందరరావు మాట్లాడుతూ అరుణాచలంకు, బ్రహ్మంగారి మఠం, యాగంటి వంటి పుణ్యక్షేత్రాలకు వెళ్లే వారికి ఆర్టీసీ బస్‌లు అద్దెకు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.


కరపత్రాలు విడుదల చేస్తున్న సుందరరావు

జగన్ సీఎంగా ఉంటేనే పేదలకు మేలు

- అవినీతికి తావులేని పాలన జగన్‌కే సాధ్యం
- నేరుగా లబ్ధిదారుల ఖాతాలకే పథకాలు
- ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్


కలుజువ్వలపాడులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి


నాగరాజుకుంటలో సంక్షేమ పట్టికను ఆవిష్కరిస్తున్న ఉడుముల


చందలూరులో అభివృద్ధి బోర్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మద్దిశెట్టి

దర్శి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 2024 ఎన్నికల్లో మళ్లీ సీఎం అయితేనే పేద ప్రజలకు మేలు జరుగుతుందని ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ అన్నారు. మండలంలోని చందలూరు, రాజంపల్లి గ్రామాల్లో ఆంధ్రప్రదేశ్‌కి జగన్ ఎందుకు కావాలి కార్యక్రమాలకు ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ మంగళవారం హాజరయ్యారు. ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్‌కు ప్రజలు ఘన స్వాగతం పలికారు. గ్రామాల్లో పార్టీ జెండాలు ఆవిష్కరించారు. జరిగిన అభివృద్ధి కరపత్రాలు విడుదల చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అవినీతికి తావులేని పాలన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యమైందని చెప్పారు. ఏ పథకం అయినా ఎవరి ప్రమేయంతో పనిలేకుండా నేరుగా అబ్దిదారుల ఖాతాలకు జమయ్యేయని పేర్కొన్నారు. మీకు మేలు జరిగితేనే నాకు ఓటెయ్యండి అని ఓటు అడిగే దమ్మున్న ముఖ్యమంత్రి దేశంలో ఒక్క వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికే సాధ్యమైందని చెప్పారు. ఇలాంటి దమ్మున్న నాయకుడు పార్టీలో ఉండటం తమ అదృష్టం అని స్పష్టం చేశారు. ఎంపీపీ సుధాఅచ్చయ్య, ఎంపీడీఓ కుసుమకుమారి, సచివాలయాల జేసీఎస్ మండల కన్వీనర్ బత్తినేని వెంకటేశ్వర్లు, మండల కన్వీనర్ వెన్నపూస వెంకటరెడ్డి, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ కుమ్మిత అంజిరెడ్డి, రెడ్డి సంక్షేమ సంఘ జిల్లా అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతి రెడ్డి, వైస్ ఎంపీపీ కొరివి ముసలయ్య, సొసైటీ అధ్యక్షుడు వేమిరెడ్డి చెన్నారెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ షకీలా అమీన్‌బాషా, పట్టణ అధ్యక్షుడు కట్టికోట హరీష్, సర్పంచ్ విజయ్, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

గిద్దలూరు రూరల్: ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని ఎంపీపీ కడప లక్ష్మి అన్నారు. మా నమ్మకం నువ్వే జగనన్న, ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కార్యక్రమంలో భాగంగా మండలంలోని ముండ్లపాడు గ్రామ పంచాయతీ బురుజుపల్లెలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. పట్టణంలోని నంద్యాలరోడ్డులోని సచివాలయంలో ఏర్పాటు చేసిన మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంలో చైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య మాట్లాడారు. కమిషనర్ వై.రామకృష్ణయ్య, మండల కన్వీనర్ పూలి రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ కడప వంశీధరరెడ్డి, మండల సచివాలయం కన్వీనర్ ఓబులరావు, సచివాలయం కన్వీనర్ ఈశ్వర్‌నాయుడు, కో ఆప్షన్ సభ్యుడు మస్తాన్‌వలి, వైస్ ఎంపీపీ నోవెల్, వైఎస్సార్ సీపీ నాయకులు, దేమా శ్రీరాములు, కలువా సుబ్బారావు పాల్గొన్నారు.

కంభం: రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎంపీపీ చేగిరెడ్డి తులశమ్మ అన్నారు. మండలంలోని ఎల్‌కోట సచివాలయం పరిధిలో మంగళవారం రాష్ట్రానికి జగనే మళ్లీ ఎందుకు ముఖ్యమంత్రి కావాలి కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్‌లు మహ్మద్ బాషా, బోదయ్య, మండల కన్వీనర్ గొంగటి చెన్నారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ డిష్ మున్నా, సయ్యద్ ఖాసిం, సలీం, హుస్సేన్‌బాషా, ఆనంద్, రామ్మూర్తి, సబ్బసాని సాంబశివారెడ్డి, జగన్, వెంకటరాజులు పాల్గొన్నారు.

ముండ్లమూరు: పేద, బడుగు బలహీన వర్గాల వారికి సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రి కావాలని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు బిజ్జం సుబ్బారెడ్డి అన్నారు. మండలంలోని కెల్లంపల్లిలో మంగళవారం వై ఏపీ నీడ్స్ జగనన్న కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా అర్హతగల ప్రతి పేదకుటుంబానికి అండగా నిలిచిన జగనన్నకు మనమందరం అండగా నిలవాలన్నారు. మా నమ్మకం నువ్వే జగన్ కర పత్రాలు అందజేశారు. సర్పంచ్ జమ్ముల గురవయ్య, వైఎస్సార్ సీపీ నాయకులు తేళ్ల ఇంద్రాసేనారెడ్డి, మండలపు శేషయ్య, బాబు నాయక్, ఈఓఆర్డి శ్రీదేవి పాల్గొన్నారు.

పెద్దారవీడు: రాష్ట్ర భవిష్యత్తు బాగుపడాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని జెడ్పీటీసీ ఏర్వ చలమారెడ్డి అన్నారు. మండలంలో తంగిరాలపల్లిలో మంగళవారం సాయంత్రం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలని కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పాలిరెడ్డి కృష్ణారెడ్డి, ఎంపీపీ బెజవాడ పెద్దగురవయ్య, సర్పంచులు తోకల మల్లీశ్వరి, పాలగిరి రామాంజనేయరెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ ఏర్వ వెంకటేశ్వరరెడ్డి, మండల సోషల్ మీడియా కన్వీనర్ సొంతి నాగార్జునరెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షుడు తోకల ఆవులయ్య యాదవ్, పార్టీ నాయకులు వల్లెల ఈశ్వరరెడ్డి, మెట్టు భాస్కరరెడ్డి, తోకల సత్యనారాయణ, బొట్టు కోటిరెడ్డి పాల్గొన్నారు.

త్రిపురాంతకం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చి వారికి మెరుగైన పాలన అందిస్తున్నందున అందరూ మద్దతు పలకాలని ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని మిట్టపాలెంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వైఎస్సార్ సీపీ సచివాలయ కో ఆర్డినేటర్ యల్లారెడ్డి, వైఎస్సార్ సీపీ మహిళ నాయకురాలు సరళ, ప్రచార కమిటీ అధ్యక్షుడు కాశిరెడ్డి, సచివాలయ కన్వీనర్ శంకరరెడ్డి, మాకం నాగేశ్వరావు పాల్గొన్నారు.

యర్రగొండపాలెం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డితోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, తిరిగి ఆయననే సీఎంగా చేసుకోవాల్సిన అవసరం ఉందని ఎంపీపీ దొంతా కిరణ్‌గౌడ్ అన్నారు. మంగళవారం మండలంలోని గోళ్లవిడిపిలో జరిగిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జగనన్న నవరత్నాల పథకాన్ని ప్రవేశపెట్టి కుల, మత, వర్గ, పార్టీలకు అతీతంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఫలాలు అందే విధంగా చర్య తీసుకున్నారని పేర్కొన్నారు. ముందుగా గ్రామ సచివాలయం పరిధిలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం డిస్‌ప్లే బోర్డును, పార్టీ జెండాను నాయకులు ఆవిష్కరించారు. జెడ్పీటీసీ చేదూరి విజయ భాస్కర్, పార్టీ మండల అధ్యక్షుడు కె.ఓబులరెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ సయ్యద్ జబీవుల్లా, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు పి.రాములు నాయక్, సర్పంచ్ పోలెబోయిన పద్మ పాల్గొన్నారు.

దొనకొండ: వలంటీర్లు, గృహసారథులు ప్రభుత్వానికి, ప్రజలకు వారధిలాంటి వారని, ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు వివరించాలని ఎంఎల్‌ఓ కాలూరి మార్టిన్ తెలిపారు. మండలంలోని ఇండ్లచెరువులో మంగళవారం మాజీ సర్పంచ్ పాతకోట సునీత అధ్యక్షతన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. మండల సచివాలయ కన్వీనర్ గుంటు పోలయ్య, సచివాలయ కన్వీనర్‌లు ఎబ్బిలి యర్రయ్య, రొడ్డ వెంకటరామయ్య, ఎంపీటీసీ పాతకోట కోటమ్మ పాల్గొన్నారు.

బేస్తవారిపేట: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చినట్లు వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కొండా రఘునాథరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని పూసలపాడులో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం హామీలన్నీ అమలు చేయడం, అనేక సంక్షేమ పథకాలతో దేశంలోనే ఆదర్శంగా నిలిచిందన్నారు. గ్రామంలోని బస్టాండ్ సెంటర్‌లో జెండా పతాకాన్ని ఆవిష్కరణ చేశారు. మండల ఉపాధ్యక్షుడు దూదేకుల ఖాజామీయా, సర్పంచ్ మొగుళ్లూరి వెంకటేశ్వర్లు, మాజీ సైనికుల సంఘం మండల అధ్యక్షుడు బొల్లా బాలిరెడ్డి, నాయకులు భీమయ్య యాదవ్, మద్దుల కాశిరెడ్డి పాల్గొన్నారు.

పుల్లలచెరువు: సంక్షేమ సారథిగా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పేద ప్రజల గుండెల్లో కొలువయ్యారని, అందుకే మళ్లీ అయన్ను ముఖ్యమంత్రి చేసేందుకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని మండల కన్వీనర్ బీవీ సుబ్బారెడ్డి కోరారు. మంగళవారం మర్రివేముల సచివాలయ పరిధిలో ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నోడల్ అధికారి శరత్‌బాబు ఆధ్వర్యంలో సర్పంచ్ అధ్యక్షతన నిర్వహించారు. ఎంపీపీ కందుల వెంకటయ్య, సర్పంచ్‌లు సత్యనారాయణరెడ్డి, ఆవుల కోటిరెడ్డి, జి.మన్నయ్య, ఎంపీటీసీలు రాములు, పోలయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ రఘు, మండల సచివాలయ కన్వీనర్ వెంకటేశ్వర్లు, సచివాలయ కన్వీనర్ వెంకటరావు, నాయకులు శ్రీనివాసరెడ్డి, ఎంఎల్‌ఓ వాసు, యల్లారెడ్డి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే జగనన్న ధ్యేయం

- వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే కేపీ

తర్లుపాడు: కుల, మత, వర్గం, పార్టీలకతీతంగా సీఎం జగనన్న పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని కలుజువ్వలపాడు సచివాలయం పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సచివాలయం పరిధిలో 1400 కుటుంబాలకు సంక్షేమ, అభివృద్ధి పనుల రూపంలో రూ.43 కోట్ల మేర లబ్ధి చేకూరిందని వివరించారు. వైఎస్సార్ జలకళ పథకం కింద 300 బోర్లు వేయించినట్లు చెప్పారు. ముందుగా స్థానిక సర్పంచ్‌లు శిఖామణి, రమణారెడ్డి, ఎంపీటీసీ తిరుపతిరెడ్డి, సచివాలయ కన్వీనర్ మందా కొండారెడ్డి, వెలుగొండారెడ్డి, శివారెడ్డి, మహేష్‌రెడ్డి, శాంతారావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ఫ్లెక్సీని, అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ నరసింహులు, వైస్ ఎంపీపీ కందుల సుజాత, ఈఓఆర్డీ పరమేశ్వరరావు, ఏపీఎం పిచ్చయ్య, మండల పార్టీ అధ్యక్షుడు మురారి వెంకటేశ్వర్లు, కోఆప్షన్ సభ్యుడు అక్బర్ అలీ, జేసీఎస్ కన్వీనర్ రామాంజనేయరెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

కొనకనమిట్ల: మండలంలోని నాగరాజుకుంట గ్రామంలో ఎంపీటీసీ సభ్యురాలు కామసాని భారతి అధ్యక్షతన నిర్వహించిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డి పాల్గొని మాట్లాడారు. పంచాయతీలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు రూ.18 కోట్లు ఖర్చు చేశారని వివరించి ఫ్లెక్సీని, పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నోడల్ అధికారి జనార్దన్, జెడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు, సొసైటీ చైర్మన్ కామసాని వెంకటేశ్వరరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ సూరవరపు పెదవెంకటరెడ్డి, మండల కన్వీనర్ మోరా శంకర్‌రెడ్డి, సచివాలయ కార్యదర్శి రాజకుమారి, వలంటీర్లు పాల్గొన్నారు.

మార్కాపురం టౌన్: స్థానిక జవహర్‌నగర్ కాలనీ 20వ సచివాలయం పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా సంక్షేమ లబ్ధి ఫ్లెక్సీ, పార్టీ జెండాను మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాల మురళీకృష్ణ ఆవిష్కరించారు. చైర్మన్ మాట్లాడుతూ.. సచివాలయం పరిధిలో డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా 5050 మందికి రూ.33.06 కోట్ల మేర లబ్ధి చేకూరిందని వివరించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్, కో ఆప్షన్ మెంబర్ గుంటక వనజాక్షి చెన్నారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ రవిచంద్ర, నాయకులు సీహెచ్ శ్రీనివాసులు, కె.చెన్నకేశవులు, ఎ.లూకా, ఏఎంసీ డైరెక్టర్ రమణారెడ్డి, డీఈ సుబానీ తదితరులు పాల్గొన్నారు.

మార్కాపురం రూరల్: మండలంలోని వేములకోట సచివాలయం-1 పరిధిలో ప్రజలకు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల రూపంలో రూ.16 కోట్ల మేర లబ్ధి చేకూరిందని సర్పంచ్ గుంజి రాజేశ్వరి పేర్కొన్నారు. ముందుగా పార్టీ జెండా, లబ్ధి వివరాల ఫ్లెక్సీని ఆవిష్కరించారు. ఈఓఆర్డీ రామ్మోహన్‌రెడ్డి, సెక్రటరీ నారాయణరెడ్డి, ఎంపీటీసీలు కుందురు మల్లారెడ్డి, వీరయ్య, జేసీఎస్ మండల కన్వీనర్ పొందుగుల శ్రీనివాసులరెడ్డి, మండల కన్వీనర్ సత్యనారాయణ యాదవ్, నాయకులు జంకె వెంకటనారాయణరెడ్డి, గుండారెడ్డి లక్ష్మీరెడ్డి, గుంజా గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

పొదిలి రూరల్: పొదిలి మండలంలోని పాములపాడు సచివాలయం పరిధిలో ప్రజలకు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ద్వారా రూ.21 కోట్ల మేర లబ్ధి చేకూరిందని మండల పార్టీ అధ్యక్షుడు దుగ్గెంపూడి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. డిస్‌ప్లే బోర్డు, పార్టీ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ కృష్ణ ,సర్పంచ్ పేరం చంద్రమ్మ,జేసీఎస్ కన్వీనర్ పేరం సుభాష్‌చంద్రబోస్ రెడ్డి,పేరం కోదండరామిరెడ్డి,సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.


బేస్తవారిపేట: జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు


ముండ్లమూరులో బుక్‌లెట్స్ అందజేస్తున్న సుబ్బారెడ్డి


పెద్దారవీడు : మాట్లాడుతున్న జెడ్పీటీసీ ఏర్వ చలమారెడ్డి


దొనకొండ: మాట్లాడుతున్న ఎంఎల్‌ఓ మార్టిన్

సర్వే సక్రమంగా చేయాలి


బేస్తవారిపేటలో మాట్లాడుతున్న ఎంపీడీఓ పార్వతి


మాట్లాడుతున్న డీఎల్‌పీఓ సాయికుమార్

బేస్తవారిపేట: కులగణన సర్వేను సక్రమంగా చేయాలని ఎంపీడీఓ టి.పార్వతి, తహసీల్దార్ డీవీబీ వరకుమార్ అన్నారు. మంగళవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లకు కులగణనపై శిక్షణ ఇచ్చారు. వివరాలు ఒకసారి నమోదు చేసి సబ్‌మిట్ చేస్తే ఎడిట్ చేసుకునే అవకాశం ఉండదన్నారు. కుల ధ్రువీకరణ పత్రం చూసి కులం, ఉపకులం, మతం నమోదు చేయాలన్నారు. సర్టిఫికెట్లు పరిశీలించి విద్యార్హత, కచ్చిత వృత్తి వివరాలు, వ్యవసాయ భూమి వ్యక్తిగతంగా నమోదు చేయాలని సూచించారు. సొంత గృహం ఉందా, ఇంటి స్థలాలు ఉన్నాయా అనే వివరాలు సేకరించాలన్నారు. సర్వే పూర్తి చేసే వరకు ఒకే సెల్‌ఫోన్ ఉపయోగించాలన్నారు. వలంటీర్, సచివాలయ ఉద్యోగి, ఇంటి యజమాని డిజిటల్ వేలిముద్ర వేస్తేనే ఆ కుటుంబం సర్వే పూర్తి అయినట్లు వివరించారు.

ముండ్లమూరు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కులగణన సచివాలయం సిబ్బంది, వలంటీర్లు సమన్వయంతో పూర్తి చేయాలని మండల ప్రత్యేకాధికారి టీవీ రమణ తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం సచివాలయ సిబ్బంది, పంచాయితీ కార్యదర్శులు, వలంటీర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 27 నుంచి వచ్చే నెల 3వ తేదీ వరకు మండలంలోని కెల్లంపల్లి, వేములబండ, పోలవరం, నాయుడుపాలెం గ్రామాల్లో కులగణన చేపట్టాల్సి ఉందన్నారు. సమావేశంలో ఎంపీడీఓ హనుమంతరావు పాల్గొన్నారు.

గిద్దలూరు రూరల్: కులగణన సర్వే ప్రజలకు ఎంతో ఉపయోగకరమని తహసీల్దార్ డి.సీతారామయ్య అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం సచివాలయం సిబ్బంది, కార్యదర్శులు, వలంటీర్లకు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆర్థిక సామాజిక పరమైన జీవనోపాధుల సమతుల్యత అంశాలపై కులగణన సర్వే ప్రారంభించాలన్నారు. ఎంపీడీఓ హేమలత, సిబ్బంది పాల్గొన్నారు.

మార్కాపురం రూరల్: కులగణన సర్వేపై మండలంలోని పది గ్రామాల వలంటీర్లుకు మంగళవారం మార్కాపురంలోని డ్వాక్రా బజారులో డీఎల్‌పీఓ సాయికుమార్ ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సాయికుమార్ మాట్లాడుతూ.. కులగణన సర్వేను పారదర్శకంగా, గోప్యంగా నిర్వహించాలని, సర్వే నిర్వహించే విధానాన్ని ఆయన వివరించారు. కార్యక్రమంలో మార్కాపురం తహసీల్దార్ మంజునాథరెడ్డి, ఎంపీడీఓ చందన, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మూగజీవులకూ హెల్త్ కార్డులు

- పశుసంవర్ధక శాఖ జేడీ బేబీరాణి

పొదిలి రూరల్: ఆరోగ్యశ్రీ కార్డుల తరహాలో పశువులకు సైతం రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య కార్డులు అమలు చేస్తోందని పశుసంవర్ధ శాఖ జేడీ డాక్టర్ కె.బేబీరాణి పేర్కొన్నారు. మంగళవారం పొదిలి మండలంలోని మల్లవరం రైతు భరోసా కేంద్రంలో పశుపోషకులకు పశు విజ్ఞాన బడి(పీవీబీ) గ్రామ సభ నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జేడీ మాట్లాడుతూ.. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పశునష్ట పరిహారం ప్రారంభించిదని, వైఎస్సార్ పశు బీమా పథకాన్ని అమలు చేస్తోందన్నారు. తాజాగా పశువులు, జీవాలు కలిగిన ప్రతి కుటుంబానికి యానిమల్ హెల్త్ కార్డులు జారీ చేస్తోందని చెప్పారు. పశు వైద్యం, ఆరోగ్య సంరక్షణ చర్యలు, కృత్రిమ గర్భధారణ, పశువులను అమ్మినా, కొనుగోలు చేసిన వివరాలను కార్డులో నమోదు చేస్తారన్నారు. జిల్లాలో ఆర్బీలకేల వారీగా పెద్ద పశువులకు 8500, జీవాలకు 4500 కార్డులు పంపిణీ చేసినట్లు తెలిపారు. పశుపోషకులకు యానిమల్ ఆరోగ్య కార్డులు పంపిణీ చేశారు. అనంతరం బల్క్‌మిల్క్ సెంటరును సందర్శించారు. ఉన్నగురువాయుపాలెం పశువైద్యాధికారి మంచికల మణిశేఖర్, వైఎస్సార్‌సీపీ మండల పార్టీ అధ్యక్షుడు దుగ్గెంపూడి శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ రెడ్డెబోయిన సుబ్బయ్య, వెంకటేశ్వర్లు, పశుసవర్ధక సహాయకులు, పశుపోషకులు, రైతులు పాల్గొన్నారు.


40 బస్తాల రేషన్ బియ్యం పట్టివేత

మార్కాపురం రూరల్: అక్రమంగా తరలిస్తున్న 40 బస్తాల రేషన్ బియ్యాన్ని ఈనెల 16వ తేదీన మండలంలోని కోమటికుంట వద్ద ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ రమేష్ తన సిబ్బందితో దాడిచేసి పట్టుకున్నారు. అర్ధవీడు నుంచి యర్రగొండపాలేనికి అక్రమంగా తరలిస్తున్న పీడీసీసీ బియ్యాన్ని డీటీ సీజ్ చేశారు. ఈ ఘటనపై మంగళవారం డీటీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్సై వెంకటేశ్వరనాయక్ తెలిపారు.

బ్యూటీపార్లర్ కోర్సులో ఉచిత శిక్షణ

సింగరాయకొండ: ఒంగోలు రూడ్‌సెట్ ఆధ్వర్యంలో డిసెంబర్ 4 నుంచి 30 రోజులపాటు బ్యూటీ పార్లర్ కోర్సులో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఆ సంస్థ డైరెక్టర్ పి.ప్రతాప్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా గ్రామీణ ప్రాంతానికి చెందిన 18 నుంచి 45 ఏళ్ల లోపు మహిళలు అర్హులని స్పష్టం చేశారు. అభ్యర్థులు రేషన్ కార్డు, ఆధార్ కార్డు తప్పనిసరిగా కలిగి ఉండాలని, శిక్షణ కాలంలో ఉచిత భోజనం తోపాటు వసతి కూడా కల్పిస్తామని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న వారు 9492583484ను సంప్రదించాలని సూచించారు.

మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి కార్యవర్గ సమావేశం


మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు ఫారూఖ్ షిబ్లీ

పెద్దదోర్నాల: విజయవాడలోని మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో మండల కమిటీ కార్యవర్గ సమావేశం నిర్వహించారు, రాష్ట్ర అధ్యక్షుడు ఫారూఖ్ షిబ్లీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో హక్కుల సాధన కోసం అందరం కలిసి నట్టుగా ముందుకు సాగాలని, కులమతాలకు అతీతంగా మతసామరస్యం కోసం పాటుపడాలన్నారు. కార్తీకమాసం సందర్భంగా శ్రీశైలం విచ్చేసే భక్తులకు ఐదు రోజులపాటు ఉచితంగా అల్పాహారం ఏర్పాటు చేయడం, ప్రభుత్వ ఆస్పత్రిలో పండ్లు, ఫలహారాలు పంచిపెట్టడం, కమిటీలో ఉన్న 35 మంది యువకులు రక్తదానం కోసం సంసిద్ధంగా ఉండటం, అనాథ శరణాలయాల్లో అన్నదానం ఏర్పటు చేయాలని సమావేశంలో నిర్ణయించినట్లు పేర్కొన్నారు. మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి మండల అధ్యక్షుడు సయ్యద్ బాబు, కమిటీ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సమద్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

బూచేపల్లి సహకారంతో తీరిన చప్టా కష్టాలు


నూతనంగా నిర్మించిన చప్టా

కురిచేడు: జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డిల సహకారంతో పడమరవీరాయపాలెం గ్రామ ప్రజలకు చప్టా కష్టాలు గట్టెక్కాయి. మండలంలోని పడమర వీరాయపాలెం గ్రామానికి వెళ్లే రోడ్డులో వాగుపై ఉన్న చప్టా కూలటంతో గ్రామస్తులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఎవరూ పట్టించుకోక పోవడంతో సర్పంచ్ బొరిగర్ల శివలక్ష్మి, మాజీ ఎంపీటీసీ బొరిగర్ల గోవిందులు గ్రామ ప్రజల ఇబ్బందులను జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి మాజీ శాసనసభ్యుడు డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డిల దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన వారు రూ.10 లక్షలు జిల్లా పరిషత్ నిధుల నుంచి మంజూరు చేశారు. ఆ నిధులతో చప్టాను పునఃనిర్మించి గ్రామ ప్రజల దారి కష్టాలు తీర్చారు. అడిగిన వెంటనే నిధులు మంజూరు చేసి గ్రామ ప్రజల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపినందుకు సర్పంచ్ బొరిగర్ల శివలక్ష్మి, మాజీ ఎంపీటీసీ బొరిగర్ల గోవిందు, గ్రామ ప్రజలు బూచేపల్లి వెంకాయమ్మకు, శివప్రసాదరెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.


కూలిన చప్టా (ఫైల్)